
# హిందూ ద్రోహి
# చంద్రబాబు













హిందూ ద్రోహి
చంద్రబాబు

సదావర్తి సత్రం
అమరావతి
Before

# హిందూ ధర్మం పట్ల ఏ పాలకులు ఎలా ప్రవర్తించారో సవివరంగా

చంద్రబాబు తన రాజకీయ జీవితం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ ప్రతి సందర్భంలోనూ హిందూ మతాన్ని తన రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారు. నిజమైన హిందూ ద్రోహి చంద్రబాబు నాయుడు. ప్రజల్లో ఉన్న సెంటిమెంట్‌ను తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఎంతకైనా దిగజారే తత్వమున్న వ్యక్తి చంద్రబాబు. హిందూ సెంటిమెంట్‌ను తన స్వార్థ రాజకీయాల కోసం వాడుకోవడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్య. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు అంతే.. ఇప్పుడు వైఎస్ జగన్ ఉన్నప్పుడు అదే వైఖరి.

అసలు హిందూ ధార్మిక వ్యవస్థంటేనే గిట్టని పార్టీ తెలుగుదేశం. హిందూ దేవాలయ వ్యవస్థను విచ్ఛిన్నం చేసి సర్వ నాశనం చేసినటు వంటి పార్టీ కూడా ఇదే. అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం జస్టిస్ చల్లా కొండయ్య కమీషన్ ఏర్పాటు చేసి దేవాదాయ ధర్మాదాయ చట్టం (30/1987) ద్వారా దేవాలయ, అర్చక వ్యవస్థల్ని తద్వారా హిందూ ధర్మాన్ని సర్వ నాశనం చేశారు. ఈ చర్యలతో గ్రామీణ ప్రాంతాల్లో ఆలయాలు నిత్య దూప దీప నైవేద్యాలకు నోచుకోక రోజు గడవని పరిస్థితికి చేరుకున్నాయి. దేవాలయ వ్యవస్థను వ్యాపారీకరణ చేసిందే తెలుగుదేశం పార్టీ. అర్చకులను దారిద్ర్యంలోకి నెట్టిన పార్టీ టీడీపీ. అక్కడితో ఆగకుండా నిత్యం ఎక్కడో ఒక చోట అర్చకుల్ని వేధిస్తూ రాక్షసానందం పొందుతూ వచ్చారు.

1995లో చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయిన తరువాత కూడా దేవాదాయ, ధర్మాదాయ, హిందూ ధర్మ వ్యవస్థల పట్ల అదే వైఖరి కొనసాగింది. అర్చకుల్ని మోసం చేయడం, చిన్న దేవాలయాలు మూతపడేలా చేయడం కొనసాగింది. నిత్యం భక్తుల శ్రేయస్సును కాంక్షిస్తూ హిందూ ధర్మానికి వారధులుగా వ్యవహిస్తారు అర్చకులు. అటువంటి అర్చకులు చంద్రబాబు ప్రభుత్వం తమ పై చేసే వేధింపుల్ని తట్టుకోలేకపోయారు.

# హిందూ ధర్మం పట్ల ఏ పాలకులు ఎలా ప్రవర్తించారో సవివరంగా

దీంతో చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకుడు సౌందర రాజన్ నేతృత్వంలో తిరుగుబాటు చేశారు. హైదరాబాద్ బొగ్గులకుంటలో ఉన్న దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయాన్ని వేలాదిగా వెళ్లి ముట్టడించారు. చంద్రబాబు పాలనలో హిందూ ధర్మం, దేవాదాయ వ్యవస్థ ఏ స్థాయిలో అణచివేయబడిందో చెప్పటానికి ఇదొక మచ్చుతునక మాత్రమే.

అంతే కాదు దేవాదాయ భూములను లాక్కోవటానికి చంద్రబాబు ప్రభుత్వం ముందు నుంచీ ప్రయత్నిస్తూ వచ్చింది. దేవుడి భూముల్ని లీజులకు ఇవ్వడం ద్వారా దేవాదాయ వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరిగేది. అర్చక స్వాముల పై దాడులు, దేవాలయాల పై దాడులు నిత్యకృత్యంగా మారిన రోజులను మర్చిపోలేం. ఇంతటి హిందూ వ్యతిరేక భావజాలం, చరిత్ర ఉన్న చంద్రబాబు అండ్ కో ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షకులం అంటూ కొత్త అవతారమెత్తారు. తామే ధర్మాన్ని పరిరక్షించే వాళ్లమంటూ, తమవల్లే హిందూ ధార్మిక వ్యవస్థ నడుస్తోందన్నట్టుగా ఇస్తున్న బిల్డప్ లను చూసి యావత్ సమాజం సిగ్గుపడుతోంది.

హిందూ ధర్మం పేరుతో రాజకీయ క్రీడలు చేయటం వీరికి అలవాటుగా మారిపోయింది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరించేందుకు విపరీతమైన కుట్రలు చేస్తూనే ఉన్నారు. కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని, పరమ పవిత్రమైన తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని తన కుటిల రాజకీయ క్రీడ కోసం నిస్సిగ్గుగా ఉపయోగించుకుంటున్నాడు చంద్రబాబు.

# హిందూ ధర్మం పట్ల ఏ పాలకులు ఎలా ప్రవర్తించారో సవివరంగా

అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్నట్లు. మత విశ్వాశాలతో ఆడుకోవడంలో చంద్రబాబుని మించి పోయారు మన కొత్త సనాతని బ్రదర్స్. అసలు దేవుడనే కాన్సెప్టే రాంగ్ అనే వారు ఒకరు అయితే తాను బాప్టిజం తీసుకున్నా అని ఒక సారి అనాపాలాజిటిక్ సనాతనీనని మతాలను ఎలా కావాలంటే అలా వాడేసుకుంటున్నారు.

హిందూ ద్రోహి చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

ప్రతి అంశాన్ని రాజకీయం కోసం నిస్సిగ్గుగా వాడే చంద్రబాబు నాయుడు ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డి లక్ష్యంగా అదే వ్యూహం అవలంబిస్తున్నారు. సగటు హిందువుల్లారా...తస్మాత్ జాగ్రత్త. చంద్రబాబు హిందూ ద్రోహి. చంద్రబాబు వేసే మేకవన్నె పులి వేషాలు నమ్మితే హిందూ ధర్మాన్ని మనం కూడా మోసం చేసినట్టే. బాబు పట్ల మనం ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చంద్రబాబు ఉచ్చులో పడకండి. వాస్తవాల్ని గ్రహించండి.

హిందూ ధర్మానికి, హిందూ దేవాలయ వ్యవస్థకు ఊతంగా నిల్చింది, కొత్త వెలుగులు తెచ్చింది డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హిందూ మత విశ్వాసాల్ని గౌరవిస్తూ, హిందూ మత విశ్వసాలను గౌరవిస్తూ హిందూ దేవాదాయ వ్యవస్థలో కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చి మరింత బలోపేతం చేశారనేది కాదనలేని సత్యం. అలాగే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి పట్ల అచంచలమైన భక్తి విశ్వాసాలు కలిగిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.

# హిందూ ధర్మం పట్ల ఏ పాలకులు ఎలా ప్రవర్తించారో సవివరంగా

హిందూ మతం పట్ల బలమైన విశ్వాసం, శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల ప్రబలమైన నమ్మకం ఉండటం వల్లే నాడు వైఎస్ రాజశేఖర రెడ్డి తన ప్రజాప్రస్థానం పాదయాత్ర ముగిసిన తర్వాత ఇంటికి కూడా వెళ్లకుండా నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి నడక దారిన వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్ కూడా తన సుదీర్ఘ పాదయాత్రను ఇచ్ఛాపురంలో ముగించి నేరుగా తిరుపతి చేరుకుని తిరుమలకు నడుచుకుంటూ వెళ్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆశీర్వాదం పొందారు.

హిందూ మతం పట్ల, దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పట్ల వైఎస్ కుటుంబానికి ఉన్న అచంచల భక్తి విశ్వాసాలకు ఇది ఒక ఉదాహరణ కాదా.

హిందూ ద్రోహి
చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

<u>హిందూ ధర్మాన్ని, దేవాలయ ఆస్తుల్ని పరిరక్షించిన నేతలుగా చరిత్రలో నిల్చిపోతారు.</u>





## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత హిందూ ధర్మ పరిరక్షణ కోసం అనేక కీలక చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా హిందూ ధర్మాన్ని మొదటి నుంచి మనసావాచా గౌరవించి ఆచరించిన వ్యక్తి జగన్మోహనరెడ్డి

QR code
స్కాన్ చేయండి

## ద్రోహి

## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఏ కాలాన్ని తీసుకున్నా హిందూ మతం పై ఆయన చేసిన అఘాయిత్యాలు, హిందూధర్మాన్ని కాలరాచిన తీరుకు ఉదాహరణలు లెక్కలేనన్ని ఉంటాయి. ప్రస్తుత హయాంలోనే కాకుండా, రాష్ట్ర విభజన తర్వాత 2014-19 కాలంలో, ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బాబు హిందూధర్మం పై చేసిన దాష్టికాలు అనేకం.

### ధార్మిక పరిషత్తు ఏర్పాటు

ఆధ్యాత్మికవేత్తలు, అర్చక ప్రతినిధులతో అత్యంత కీలకమైన ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జోక్యం లేకుండా అన్ని నిర్ణయాలను సొంతంగా తీసుకునే అధికారాల్ని ధార్మికపరిషత్తుకు కట్టబెట్టారు. ఒక్కమాటలో చెప్పాలంటే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ధార్మిక పరిషత్తును అత్యంత పగడ్బందీగా చేసింది వైఎస్ జగన్మాత్రమే. దీనికి సంబంధించిన జీవో నెం. 571 ఆగష్టు 13, 2022న విడుదలైంది.

దేవాలయాలపై రాజకీయ పెత్తనం, అర్చకులు పై వేధింపులు, టూరిజం పేరిట ఈవెంట్లు నిర్వహించడం, ధార్మిక వ్యవస్థ పై దాడులు .. ఇది బాబు హయాంలో

వీడియో కోసం
QR code
స్కాన్ చేయండి

# హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

# ద్రోహి కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

దేవాలయాల ఆధీనంలో ఉన్న సెంటు భూమి కూడా ప్రభుత్వ లేదా ఇతర అవసరాలకు వినియోగించకుండా ఒక జీవో, భూముల పరిరక్షణకు జీవో నెం.510ను డిసెంబర్ 30, 2019లో వైఎస్ జగన్ తీసుకొచ్చారు.

దేవాదాయ భూముల్ని స్వాహా చేసేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సుదీర్ఘ లీజుల పేరుతో కుట్రలు చేస్తూనే ఉంది. చంద్రబాబు ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో నెం.15 దీనికి ఉదాహరణ.

QR code
స్కాన్ చేయండి

నిత్య ధూప దీప నైవేద్య పథకాన్ని ఏర్పాటు చేసి వార్షికాదాయం లక్ష రూపాయలకంటే తక్కువ ఉన్నదేవాలయాలకు ఆర్థిక సాయంగా ప్రతి నెల 5 వేలరూపాయలతో ప్రారంభించి 10 వేలకు పెంచుకుంటూ వచ్చిన ఘనత వైఎస్ జగన్ దే. (జీవోఎంఎస్ నెంబర్ 348). అర్చకులకు కనీస వేతనం నెలకు 15,625 రూపాయలుగా నిర్ణయించి జీవోఎంఎస్ నెం.52ను మే 14, 2021న జగన్ ప్రభుత్వం విడుదల చేసి అమలు చేసింది. రాష్ట్రంలోని 5,416 ఆలయాల్లో ఈ పథకం అమలు చేశారు.

QR code
స్కాన్ చేయండి

అర్చకుల కనీస వేతనాన్ని 15 వేల రూపాయలకు తగ్గించన వ్యక్తి చంద్రబాబు. దీని ద్వారా ప్రతి అర్చకుడు నెలకు రూ. 625 నష్ట పోవాల్సి వచ్చింది. వార్షిక ఆదాయం యాభై వేలకు తక్కువ ఉన్న ఆలయాలలో దూప దీప నైవేద్యాలకు ఇచ్చే రూ 5 వేలను రూ 10 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని ఇస్మరించిన వ్యక్తి చంద్రబాబు

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

## ద్రోహి కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 5 లక్షల లోపు వార్షిక ఆదాయం కలిగిన ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ... వంశపారంపర్య అర్చకులు, ధర్మకర్తల ఆధ్వర్యంలో దేవాలయాల నిర్వహణకు జీవో ఎంఎస్ నెం.298ని జూలై 6, 2023న జారీ చేశారు.

చంద్రబాబు ప్రభుత్వం దేవాలయ భూములను అప్పనంగా స్వాహా చేయటాన్ని ఆపలేదు. ప్రైవేటు వ్యక్తులకు ఛారిటబుల్ ట్రస్ట్ పేరుతో దేవాలయ భూముల్ని 99 ఏళ్లకు లీజుకు కట్టబెట్టేస్తోంది. సింహాచలం, కాణిపాకం, అన్నవరం వంటి ఏడు ప్రధాన ఆలయాల పరిధిలో అర ఎకరం నుంచి ఎకరం భూమిని ప్రైవేటు వ్యక్తులకు హోటల్స్ పెట్టుకునే పేరుతో 33 ఏళ్ల కాలానికి లీజుకు ఇచ్చేయటం చంద్రబాబు ప్రభుత్వం బరితెగింపు వైఖరిని తెలియజేస్తుంది.

చంద్రబాబు విజయవాడలో కూల్చిన 48కి పైగా ఆలయాలను పునర్ నిర్మించి మాటల్లో కాదు చేతల్లో తాను నిజమైన హిందూధర్మ పరిరక్షుడిని అని నిరూపించుకున్నారు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.

హిందూ ద్రోహి చంద్రబాబు

వీడియో కోసం
QR code స్కాన్ చేయండి

అభివృద్ధి పేరుతో విజయవాడ లోని 48 దేవాలయాలను కూల్చిన వ్యక్తి చంద్రబాబు. కూల్చిన విగ్రహాలను చెత్త ట్రాక్టర్ లో పడేసి తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదే. ద్రాక్షారామం ఆలయ ప్రాంగణంలోని కోనేరు వద్ద ఉన్న శివలింగం ధ్వంసం అయ్యింది. విషయం బయటకు పొక్కకుండా చేయటానికి ఎలాంటి ఆగమ సాంప్రదాయాల్ని పాటించకుండా, హిందూ సాంప్రదాయాన్ని విశ్వసించకుండా కొత్త శివలింగాన్ని రాత్రికి రాత్రి స్థాపించేలా ఆదేశాలు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం.

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

## ద్రోహి
## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు



దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో అప్పటి టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి దళిత గోవిందాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రతీ దళిత వాడలో వెంకటేశ్వర స్వామి మందిరాలను ఏర్పాటు చేశారు. వారికే పూజా విధానాలు నేర్పించి నిత్యం స్వామి వారికి భజనలు, పూజలు చేసేలా ప్రోత్సహించారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల తిరుమల దేవదేవుని దర్శించుకోలేని బడుగు బలహీన వర్గాలకు దళిత గోవిందం వల్ల ఆ స్వామిని దర్శించుకునే భాగ్యం కలిగింది. దీనివల్ల మతమార్పిడులు గణనీయంగా నిరోధించడం జరిగింది.



రాష్ట్ర విభజన తర్వాత 2014 లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక దళిత గోవిందాన్ని రద్దు చేశారు.

హిందూ ద్రోహి చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

ద్రోహి

## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు



వైఎస్సార్ సీఎంగా ఉన్న కాలంలో టీటీడీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మరొక బృహత్తర కార్యక్రమం కల్యాణమస్తు. వివాహాలు చేసుకోవడానికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అనేక పేద కుటుంబాలకు కళ్యాణమస్తు వరప్రదాయనిగా మారింది. పెళ్లిళ్లు చేసుకోలేని వేలాదిమందికి టీటీడీ కల్యాణ మస్తు పథకంలో భాగంగా ఉచిత వివాహాలు జరిపించారు. స్వామి వారి అశిస్సులు, తాళిబొట్టు, పట్టువస్త్రాలు,అక్షతలు,శ్రీవారి ప్రసాదాన్ని, నూతన జంటలకు ఈ కార్యక్రమం ద్వారా అందజేసేవారు. దీనితో పాటు ఉచిత దర్శన భాగ్యం కూడా కల్పించారు.

పేద, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆసరాగా నిలిచిన ఈ కల్యాణ మస్తు కార్యక్రమాన్ని, అధికారంలోకి వచ్చాక రద్దు చేశారు చంద్రబాబు

హిందూ ద్రోహి చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

ద్రోహి

## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

హిందూ ధర్మ పరిరక్షణ, ధర్మ ప్రచారంలో భాగంగా టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో **1,684** కోట్ల రూపాయలు వెచ్చించి **3,958** పురాతన, నూతన ఆలయాలను నిర్మించారు జగన్ మోహన్ రెడ్డి.

చంద్రబాబు హయాంలో ఒక నూతన ఆలయాన్ని నిర్మించింది లేదు. జీర్ణ ఆలయాలను పునరుద్ధరించింది లేదు.

దేవాదాయ వ్యవస్థలో అత్యంత కీలకమైన అర్చక వ్యవస్థను పటిష్టం చేసి హిందూ ధర్మాన్ని మరింత బలోపేతం చేసేందుకు అర్చకులకు ఉండే రిటైర్మెంట్ వ్యవస్థను రద్దు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదే.

అర్చకులను వేధించి వారిని బలవంతపు రిటైర్మెంట్ లు చేయించి ఇంటికి పంపిన ప్రభుత్వం తెలుగు దేశం. శింగనమలలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో వంశపారంపర్యంగా అర్చకత్వం చేస్తున్న రమణాచార్యులనే వ్యక్తిపై దాడి చేశారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం హౌసింగ్ కాలనీలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేధింపులు తాళలేక అర్చకుడు ఫణికుమార్ ఆచార్యులు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

## ద్రోహి

## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

అర్చకులకు వంశపారంపర్య హక్కుల్ని వైఎస్ జగన్ మోహనరెడ్డి పునరుద్ధరించి హిందూ దేవాలయ వ్యవస్థను బలోపేతం చేశారు. దీనికి సంబంధించిన జీవో నెం. 439 అక్టోబర్ 21, 2019న జారీ అయింది. వంశపారంపర్య హక్కుల్లో భాగంగా 16 ఏళ్లు వయస్సు దాటిన వారసులకు 43/10 రిజిస్టర్ లో అర్చకుల పేర్లు నమోదు చేసేలా ఉత్తర్వులు జారీ అయ్యాయి. అర్చకులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేశారు.

బాబు హయాంలో 2014-19 మధ్య అర్చకులు వంశపారంపర్య హక్కు కోసం కాలు అరిగేలా తిరిగినా కనీసం కనికరించలేదు సరికదా బలవంతపు పదవి విరమణ చేశారు. అంతకు ముందు 1995-2004 వరకు ఉన్న చంద్రబాబు ప్రభుత్వంలో అర్చకులకు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి.

హిందూ ద్రోహి
చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

స్వామి వారి కైంకర్యానికి వినియోగించే నెయ్యిని సొంత డైరీలో తయారు చేసుకోవాలనే సంకల్పంతో గోశాలను ఏర్పాటు చేసిన ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డిదే

సరైనా పర్యవేక్షణ లేకపోవడం కారణంగా గోవులు మృత్యువాత పడ్డ దురదృష్టకర సంఘటన చంద్రబాబు హయాంలో జరగడం శోచనీయం

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

## ద్రోహి కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో సాంప్రదాయబద్ధంగా నిత్య కైంకర్యాలు జరిగేలా ఆగమ సలహా మండలి ఏర్పాటు చేస్తూ జీవో ఆర్టీ నెం.72ను జగన్ మోహన్ రెడ్డి జనవరి 19, 2021న విడుదల చేసి నియామక ప్రక్రియ పూర్తి చేశారు. హిందూ దేవాలయాల ట్రస్ట్ కు చైర్మన్ ను నియమించారు. దేవాదాయ వ్యవస్థకు ఒక సలహాదారుడిని నియమిస్తూ జీవో 630ని ఆగస్టు 5, 2022న విడుదల చేశారు.

అధికారుల పెత్తనం రాజకీయ జోక్యం పాలకమండళ్ల ఆధిపత్యం తో దేవాలయాల నిర్వహణ దుర్భరంగా మారింది. అర్చకులపై వేధింపులు పెరిగాయి. సంప్రదాయాలు మంటగలిపారు.

హిందూ ద్రోహి చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం. భూ ఆక్రమణలు నిరోధించడం తో పాటు రాజకీయ పెత్తనం లేకుండా కఠినమైన చర్యలకు ఉపక్రమించింది ప్రభుత్వం.

సదావర్తి భూములతో ప్రారంభించి అందిన ప్రతి చోట దేవాలయ భూములను కబ్జా చేయడమే పనిగా పెట్టుకున్నారు.
చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే సింహాచలంలో వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమయ్యాయి.

## హిందూ ధర్మ పరిరక్షకుడు వైఎస్ జగన్మోహన రెడ్డి

## ద్రోహి
## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

చెన్నై నడిబొడ్డున ఉన్న వేల కోట్ల విలువైన సదావర్తి భూముల్ని కారుచౌకగా అమ్మటానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు చేసిన ప్రయత్నాన్ని నాడు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడ్డుకుని సుదీర్ఘ న్యాయ పోరాటం చేసిన విషయం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ తెలిసిందే.

వేలకోట్ల విలువ చేసే సదావర్తి భూములను అయినా కాటికి అమ్మేసింది చంద్రబాబు ప్రభుత్వం. ఒక్క సదావర్తి కాకుండా వేల ఎకరాల భూములను దోపిడీచేశారు.

హిందూ మత పరిరక్షణ కోసం భక్తుల మనో భావాలకు అనుగుణంగా ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పని చేసింది వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం .

హిందూ దేవాలయాల్లో అపచారాలు, క్షుద్ర పూజలు, దేవాలయాల్లో దొంగతనాలు వంటివి  కొనసాగాయి బాబు హయాంలో. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1998లో విజయవాడ కనకదుర్గ ఆలయంలో సాక్షాత్తూ కనకదుర్గమ్మ వారి కిరీటం, ముక్కెర, చెవి కమ్మెలు దొంగతనానికి గురి కావటం నాటి ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుంది.

వైఎస్.జగన్మోహన్ రెడ్డి ని హిందువులకు దూరం చేద్దామనే రాజకీయ కుతంత్రంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూ ప్రాశస్త్యాన్ని కూడా వివాదంలోకి లాగిన ఘనుడు చంద్రబాబు. గడచిన 6 నెలలుగా హిందువుల మనోభావాలతో చంద్రబాబు ఆడుకుంటున్నారు. యావత్ హిందూ సమాజం లడ్డూ విషయంలో చంద్రబాబు అండ్ కో చేస్తున్న అతి చర్యలకు తీవ్ర మనో వేదనకు గురవుతున్నా తమ రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా కూటమి నేతలు ప్రవర్తిస్తున్నారు. ప్రజా సమస్యలను పాలనను పక్కన పెట్టి ప్రతి రోజూ శ్రీవారి లడ్డూను వివాదం చేస్తోంది అధికార పక్షం.

# ద్రోహి

## కుటిల రాజకీయవేత్త చంద్రబాబు

QR code
స్కాన్ చేయండి

హిందూ ద్రోహి చంద్రబాబు

2024లో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టీటీడీ గోశాలలో వందలాది ఆవులు మృత్యువాత పడ్డాయి. ఇందుకు ఏమాత్రం పశ్చాత్తాపం ప్రకటించకపోగా ఎవరూ శాశ్వతం కాదంటూ టీటీడీ ఛైర్మెన్ చేసిన వ్యాఖ్యలు హిందువులను తీవ్రంగా బాధించాయి. చంద్రబాబు కూడా గోదావరి పుష్కరల తొక్కిసలాటలో 29 మంది చనిపోతే... కుంభంమేళాలో చనిపోలేదా, రైలు ప్రమాదాల్లో చనిపోరా అంటూ ఇది పెద్దవిషయం కాదన్నట్లు మాట్లాడారు. చంద్రబాబు గత పాలన 2014-19 మధ్య కాలంలో విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో క్షుద్రపూజలు జరగడం అత్యంత హేయమైన ఘటన. కుమారుడు లోకేష్ రాజకీయ భవిష్యత్ కోసం చంద్రబాబు స్వయంగా ఈ క్షుద్రపూజలు చేయించటం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు.



# చంద్రబాబు హయాంలో
# ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు


## తిరుమలలో వేయికాళ్ల మండపాన్ని కూల్చేసిన చంద్రబాబు (2003)









## టీడీపీ హయాంలో విజయవాడలో ఆలయాల కూల్చివేతలు (2014-19)











# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు

**గోదావరి పుష్కరాల తొక్కిసలాట.. 29 మంది భక్తులు మృతి (2015, జూలై 14)**






**తిరుచానూరులో వారాహి అమ్మవారి ఆలయాన్ని కూల్చివేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరుడు (2024, జూలై 10)**






# చంద్రబాబు హయాంలో
# ఆలయాల విధ్వంసం – అప్పుడు, ఇప్పుడు

## తిరుచానూరులో వారాహి అమ్మవారి ఆలయాన్ని కూల్చివేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని అనుచరుడు (2024, జూలై 10)








సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో.. ఆలయ విధ్వంసంలో ప్రధాన నిందితుడు కిషోర్‌రెడ్డి

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుపతిలో తొక్కిసలాట.. ఆరుగురు వెంకన్న భక్తుల మృతి (2025, జనవరి 8)







# చంద్రబాబు హయాంలో
# ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు

## గొడుగు వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహాలు ధ్వంసం (1.02.2025)





## తిరుమలలో 100కు పైగా గోవుల మృత్యుఘోష (2025, ఏప్రిల్ 11)





# చంద్రబాబు హయాంలో
# ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు

**శ్రీకూర్మంలో తాబేళ్లు మృతి (2025, ఏప్రిల్ 21)**



**విశాఖపట్నం : చందనోత్సవం రోజున సింహాచలంలో గోడకూలి 7గురు మృతి (30-04-2025)**











# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం – అప్పుడు, ఇప్పుడు

## కళింగపట్నం వైష్ణవాలయంలో ఏడు విగ్రహాలను ధ్వంసం (2025 మే 18)








## శ్రీకాకుళం.. ఆధ్యాత్మిక కూర్మ గ్రామంలో మందిరానికి నిప్పు (2025, జూన్ 10)




కూర్మ గ్రామంలో దగ్ధమైన గ్రంధాలను చూపిస్తున్న సాధువు


కూర్మ గ్రామంలో బూడిదైన రాధాకృష్ణమందిరం


కూర్మ గ్రామంలో దుండగులు నిప్పుపెట్టడంతో బూడిదైన రాధాకృష్ణమందిరం



# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం – అప్పుడు, ఇప్పుడు

## శ్రీశైలం మల్లన్న లడ్డూలో బొద్దింక (30-06-2025)





## కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు ( 2025, మార్చి 7-14 )



ఆవుల దాన నిలువ చేసే స్థలం



గోశాల శిధిలాలు



శివ రంగా వసతి నిలయం



పద్మశాలి ల సత్రం



కుమ్మరి ల సత్రం



# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం – అప్పుడు, ఇప్పుడు

అన్నవరం ప్రసాదం బుట్టలో ఎలుకలు (సెప్టెంబర్ 19, 2024)





సింహాచల అప్పన్న ఆలయంలో అపచారం.. పులిహోర ప్రసాదంలో నత్త (13-09-2025)







# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు

మల మూత్రాలు, మద్యం బాటిళ్ల మధ్య మహా విష్ణువు విగ్రహం **(17-09-2025)**




కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట.. 10 మంది మృతి **(2025, నవంబర్ 1)**





# చంద్రబాబు హయాంలో
# ఆలయాల విధ్వంసం – అప్పుడు, ఇప్పుడు

**తిరుపతిలోని అలిపిరి వద్ద ఉన్న భూదేవి కాంప్లెక్స్ వద్ద మద్యం బాటిళ్లు, బిరియానీ బాక్స్ (17-12-2025)**





**ముక్కోటి ఏకాదశి రోజున ద్రాక్షారామంలో అతి పురాతనమైన కపిలేశ్వర ఘట్టంలో శివలింగం ధ్వంసం (30-12-2025)**







# చంద్రబాబు హయాంలో ఆలయాల విధ్వంసం - అప్పుడు, ఇప్పుడు

శ్రీశైలంలో స్వాములపై లాఠీ ఛార్జ్ (ఫిబ్రవరి 9, 2026)



శ్రీకాళ హస్తి ఆలయంలో మొదటిగేటు దగ్గర భక్తురాలు మృతి (16.02.2026)



# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## వైయస్ఆర్‌సీపీ హయాంలో ఆలయాల అభివృద్ధి..

**SRIVANI Trust - Temples Sanctioned Report (27.06.2024)**

| S.No | | Temple | No. of Temple works Sanctioned | Amount Sanctioned Rs. in Crores (including 5% Admn. Charges for BMs) | Works Completed | Under Progress | To be taken up | Guidelines to be Fulfilled / Stopped / Deleted |
|---|---|---|---|---|---|---|---|---|
| I | | Renovation and Reconstructionn of Ancient Temples and New Temple Works | | | | | | |
| a | | Execution through TTD | 40 | 57.80 | 12 | 14 | 7 | 7 |
| b | | Execution through Endowment Dept AP | 114 | 56.94 | 6 | 16 | 49 | 43 |
| c | | Execution through Endowment Dept TS | 4 | 8.97 | 0 | 2 | 2 | 0 |
| c | | Execution through Private (Temple Committees) | 35 | 8.69 | 13 | 14 | 2 | 6 |
| | | **Sub Total** | **193** | **132.40** | **31** | **46** | **60** | **56** |
| II | | Bhajanamandhirams (Small Temples) | | | | | | |
| a | | Execution through SSF | 320 | 33.60 | 306 | 14 | 0 | 0 |
| b | | Execution through Endowment Dept AP | | | | | | |
| | i | Phase - I | 1953 | 205.07 | 602 | 1797 | 1712 | 197 |
| | ii | Phase - II | 1045 | 109.73 | | | | |
| | iii | Phase - III | 1310 | 137.55 | | | | |
| | iv | Phase - IV | 283 | 29.72 | - | - | 283 | - |
| c | | Execution through Endowment Dept Telangana State | 159 | 16.70 | - | - | 159 | 0 |
| | | **Sub Total** | **5070** | **532.35** | **908** | **1811** | **2154** | **197** |
| | | **Total (Rs. In Crores)** | **5263** | **664.75 Cr** | **939** | **1857** | **2214** | **253** |

## విజయవాడలో ఆలయాల అభివృద్ధి..









**08-01-2021:** దుర్గమ్మ గుడి అభివృద్ధి పనులకు నాడు సీఎంగా YS జగన్ గారు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు ప్రభుత్వం నిర్ధాక్షిణ్యంగా కూల్చేసిన ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా విజయవాడలో 9గుడులకు భూమి పూజ నిర్వహించి, పూర్తి చేశారు.

# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## విజయవాడలో ఆలయాల అభివృద్ధి..








**07-12-2023:**
శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో రూ.216 కోట్ల విలువైన పనులకు భూమిపూజ నిర్వహించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్.జగన్.

## వైయస్ జగన్ హయాంలో రామతీర్థం టెంపుల్ పున:ప్రతిష్ట



**25-04-2022:**
విజయనగరం జిల్లాలోని చారిత్రాత్మక రామతీర్థం (నెల్లిమర్ల మండలం) క్షేత్రం అభివృద్ధికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సుమారు ₹3 కోట్లతో పూర్తిగా రాతి కట్టడంగా పునర్నిర్మించారు. ప్రారంభించిన అప్పటి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ గారు





# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## వైయస్ జగన్ హయాంలో రామతీర్థం టెంపుల్ పున:ప్రతిష్ట




నిర్మించక ముందు కోదండ రామాలయ దుస్థితి...



అభివృద్ధి చేసిన తర్వాత కొత్త ఆలయం..

## వైయస్ జగన్ హయాంలో తిరుపతి వకుళమాత ఆలయానికి పూర్వవైభవం



వకుళమాత ఆలయం (పాతఫొటో)



**23-06-2022:** తిరుపతి సమీపంలోని పేరూరు కొండపై వకుళమాత ఆలయ పునర్నిర్మాణానికి ₹5 కోట్ల వరకు ఖర్చు.

# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## అంతర్వేదిలో రథం దగ్ధం.. కొత్తది చేయించిన వైయస్ జగన్



**06-12-2020:**
అంతర్వేదిలో దగ్ధమైన రథం





**19-02-2021 :** కోటి రూపాయలతో ఐదున్నర నెలల్లో రథం తయారు.

## తుళ్లూరు మండలం వెంకటాయపాలెంలో (అమరావతి) ఆలయాల అభివృద్ధి..









**09-06-2022:**
గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెంకటపాయలెంలో తిరుమల తిరుపతి దేశస్థానం నిర్మించిన ఆలయంలో భక్తులకు శ్రీవేంకటేశుడు దర్శనమిస్తున్నాడు. రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 25 ఎకరాల స్థలంలో టీటీడీ రూ.31 కోట్లతో ఈ ఆలయం నిర్మించింది.

# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## విశాఖపట్నం రుషికొండ మీద వెంకటేశ్వరస్వామి ఆలయం









**23-03-2022:**
**విశాఖపట్నం రుషికొండపై తిరుమల తిరుపతి దేవస్థానం (TTD) నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ఖర్చు సుమారు 28 కోట్లు.**

## శిథిలావస్థకు చేరిన మచిలీపట్నం గొడుగుపేట వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసిన వైయస్ జగన్



శిథిలావస్థలో ఉన్న ఆలయం



అభివృద్ధి చేసిన తర్వాత..

# వైయస్ జగన్ హయాంలో ఆలయాల పూర్వ వైభవం.. నిర్మించిన ఆలయాలు



## దేశంలో ఇతర ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి..








**08-06-2023:**
**జమ్మూ కాశ్మీర్‌లోని మజీన్ (Majeen) ప్రాంతంలో, శివాలిక్ అడవుల మధ్య టీటీడీ (TTD) నిర్మించిన అద్భుతమైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం సుమారు 30 కోట్ల వ్యయంతో!**

## దేశంలో ఇతర ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధి..







**26-05-2022:**
**ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ఖర్చు సుమారు 5 కోట్లు.**

# నిఖార్సైన హిందూ బంధువు వైఎస్ రాజశేఖర రెడ్డి

మతాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయటంలో దిట్ట అయిన చంద్రబాబు ఇప్పుడే కాదు నాడు రాజశేఖర రెడ్డి పై కూడా విపరీతమైన దుష్ప్రచారం చేశాడు. అయినా హిందూ మతం, ధర్మం పట్ల వైఎస్ కు ఉన్న నిజాయితీ, నిబద్ధత ముందు బాబు కుట్రలు బద్దలయ్యాయి.

## ఏడు కొండల వివాదంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పై దుష్ప్రచారం

తిరుమల ఏడు కొండల వివాదానికి స్టోరీ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అంతా చంద్రబాబే. బాబు కుట్ర సిద్ధాంతం తెలియాలంటే కథ నేపథ్యంలోకి వెళ్లాల్సిందే.

చంద్రబాబు నాయుడు తన అనుచరుడైన జైచంద్రనాయుడు అనే వ్యక్తితో తిరుమలలో పంచాయితీ ఎన్నికలు పెట్టాలని కేసు వేయించాడు. కేవలం రెండు కొండలు మాత్రమే తిరుమల పరిధిలో వస్తాయని మిగిలిన 5 కొండల్లో ఎన్నికలు నిర్వహించాలని కొత్త వాదన అతని ద్వారా తీసుకుని వచ్చాడు. తిరుమలను ప్రత్యేక పంచాయితీగా గుర్తించి ఎన్నికలు నిర్వహించాలని వింత వాదన తెర మీదకు తెచ్చాడు. దీనికి 1965లో అప్పటి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 1784ను, 1975 లో జారీ అయిన మరో జీవో నెం.1605ను ఆధారంగా చూపిస్తూ బాబు డైరెక్షన్ లో కోర్టును ఆశ్రయించాడు సదరు జై చంద్రనాయుడు అనే వ్యక్తి.

హిందూ ధర్మం పై చంద్రబాబుకు ఉన్న పగను, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సైతం రాజకీయాల కోసం వాడుకునేందుకు చేస్తున్న కుట్రను కట్టడి చేసేందుకు వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల అత్యంత పవిత్రమైందని, హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీ వేంకటేశ్వరుని పరిధిలో రాజకీయాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఏడు కొండలు తిరుమలకు చెందినవిగా గుర్తిస్తూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జూన్ 2, 2007లో చారిత్రాత్మకమైన జీవో ఎంఎస్ నెం. 746 విడుదల చేశారు. ఆ విధంగా తిరుమల పరిధిని నిర్ణయించిన మొట్ట మొదటి నాయకుడిగా చరిత్రలో నిలబడ్డారు వైఎస్.

GO కాపీ కోసం QR స్కాన్ చేయండి

ఏడు కొండలు మాత్రమే కాదు పది తీర్థాలను కూడా తిరుమల పరిధిలోకి చేర్చారు వైఎస్ రాజశేఖర రెడ్డి. శేష తీర్థం, కుమార ధార తీర్థం, సనక సనందన తీర్థం, పాప వినాశన తీర్థం, గోపాల తీర్థం, తంబూరి తీర్థం, పసుపు తీర్థం, రామకృష్ణ తీర్థం, భీమ తీర్థం, కపిల తీర్థం వీటిలో ఉన్నాయి.

అత్యంత పవిత్రమైన దేవదేవుని సన్నిధితో పాటు ఇతర ఏ ఆలయాల పరిధిలోనూ అన్యమత ప్రచారం జరగకూడదని... అది శిక్షార్హమైందని గుర్తించి మరో చారిత్రాత్మక జీవో నెం.747 జారీ చేశారు. లౌకిక రాజకీయాల పేరుతో భయపడకుండా అత్యంత ధైర్యంతో జీవో జారీ చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిదే.

GO కాపీ కోసం QR స్కాన్ చేయండి

**అయితే వైఎస్సార్ ఇచ్చిన 746, 747 జీఓలను తాను అధికారంలోకి వస్తే రద్దు చేస్తాను అని 2009 జనవరిలో గుంటూరు బైబిల్ మిషన్ సమావేశాల్లో హామీ ఇచ్చి చంద్రబాబు హిందూ ద్రోహానికి పాల్పడ్డారు.**

వీడియో కోసం QR code స్కాన్ చేయండి

QR code స్కాన్ చేయండి

**దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి ఎవ్వరూ చేయని విధంగా తిరుమల శ్రీవారికి మరో అద్భుతమైన కానుకని అందించారు. గతంలో ఏ పాలకులు ఆలోచించని విధంగా వైఎస్సార్ తిరుమల వెంకటేశ్వరుడి భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన లడ్డూ కి పేటెంట్ రైట్స్ సాధించారు. టీటీడీ మార్చి 2008 లో చెన్నై లోని GI రిజిస్ట్రార్ వద్ద "తిరుపతి లడ్డు"కి జియోగ్రాఫికల్ ఇండికేషన్ కోసం అప్లై చెయ్యగా సెప్టెంబర్ 15, 2009న GI హక్కులు పొందడం జరిగింది. దీనిని పేటెంట్ రైట్స్ అని కూడా అంటారు. హిందూ ధర్మాన్ని రాజకీయ క్రీడకు వాడుకుంటూ నేనే సనాతని అంటున్న చంద్రబాబు అండ్ కో తీరును యావత్ హిందూ సమాజం చూసింది.**

వీడియో కోసం QR code స్కాన్ చేయండి

**అదే సమయంలో దేవదేవుడు శ్రీవెంకటేశ్వర స్వామివారి పట్ల, హిందూమతం పట్ల చిత్తశుద్ధితో నిజాయితీగా పాలన చేసిన వైఎస్ రాజశేఖర రెడ్డి, వైఎస్ జగన్మోహన రెడ్డిల పాలనను చూసింది. హిందూ ద్రోహిగా చరిత్రలో నిలిచినపోయిన చంద్రబాబుకు ప్రజలు, వెంకన్నస్వామి కచ్చితంగా శిక్షిస్తారు.**

**ప్రవృత్తిం చ నివృత్తిం చ జనాః న విదుః ఆసురాః ।**
**న శౌచం నాపి చాచారో న సత్యం తేషు విద్యతే ॥**

**అసుర స్వభావం కలవారు ఏది చేయాలి (ధర్మం), ఏది చేయకూడదు (అధర్మం) అన్న విషయాన్ని తెలుసుకోరు. వారిలో శుద్ధి లేదు, సదాచారం లేదు, సత్యనిష్ఠ కూడా ఉండదు**

